www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 12 అక్టోబర్ 2023



నెల్లూరులో విజయసాయిరెడ్డి
జిల్లాలో మూడ్రోజులు మకాం..

విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో విజయసాయిరెడ్డిని కలిసిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ఎంపి వైసిపి జిల్లా సమన్వయ కర్త విజయసాయిరెడ్డి బుధవారం నెల్లూరుకు వచ్చారు. మూడ్రోజుల పర్యటన నిమిత్తం తన స్వగ్రామం ముత్తుకూరు మండలం, తాళ్లపూడికి చేరుకున్నారు. గ్రామంలో చేపట్టే వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తిరుపతి ఎంపి గురుమూర్తి గ్రామంలోని వివిధ ప్రాంతాలను సందర్శించారు. సాయంత్రం నెల్లూరు నగరంలోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకున్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆయనతో భేటి అయ్యారు. గురు, శుక్రవారాలు ఎనిమిది నియోజ కవర్గాల ముఖ్య నేతలతో సమావేశం కానున్నారు.

వైసిపిలో 'విజయ' అన్వేషణ..!

- నేడు, రేపు ముఖ్యనేతలతో భేటి
- మూడు నియోజవర్గాల్లో వివాదాలు
- షరా మాములేనా..సరిచేస్తారా..
- సమన్వయకర్త విజయసాయిరెడ్డి రాక

వైసిపిలో ఎన్నికల వేడి మొదలైంది. 2024 ఎన్నికలకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల నేతలు, కార్యకర్తలకు దిశా, నిర్దేశం చేశారు. విబేధాలు, వివాదాలు జోలికి వెళ్లకుండా అన్ని స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వైసిపిలో కొద్ది రోజులుగా నేతల మధ్య విబేధాలు తారా స్థాయికి చేరాయి. స్వయంగా ముఖ్యమంత్రి జగన్, జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జోక్యం చేసుకున్నా సర్దుబాటు కాలేదు. జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో మూడు నియో జకవర్గాలు నెల్లూరు సిటి, ఉదయగిరి, కావలిలో విబేధాలు సర్దుబాటు చేయాల్సి ఉంది. విజయసాయిరెడ్డి నేడు, రేపు నియోజకవర్గ ముఖ్యనేతలతో భేటి కానున్నారు. విబేధాలు సర్దుబాటు చేస్తారా, షరా మాములుగా వదిలేశారా చూడాల్సి ఉంది..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపిలో ఎన్నికల సమయానికి వేడి మరింత ఎక్కువవుతోంది. రాష్ట్రంలో వైసిపి బలంగా ఉన్న జిల్లాల్లో కడప తరువాత నెల్లూరే. గతంలో జరిగిన ఎన్నికల్లో అన్ని చోట్ల వైసిపి ఘన విజయం సాధించింది. ఆపార్టీ బలంగా ఉందనే క్రమంలో ఇటీవల ఆపార్టీల బలమైన కుదుపు వచ్చింది. వెంకటగిరి, నెల్లూరు రూరల్, ఉదయగిరికి చెందిన ముగ్గురు ఎంఎల్ఎలు ఆపార్టీ నుంచి వెళ్లి టిడిపిలో చేరారు. మూడు నియోజవర్గాల్లో పార్టీని పటిష్ట పరుచుకోవడంతోపాటు, పార్టీలో నెలకొన్న విబేధాలు సర్దుబాటు చేయడానికి జిల్లా వాసి, ఎంపి. విజయసాయిరెడ్డిని సమన్వయకర్తగా నియమించారు. బుధవారం ఆయన నెల్లూరు వచ్చారు నేడు, రేపు విపిఆర్ కన్వేక్షన్ సెంటర్‌లో నియోజకవర్గ ముఖ్యనేతలతో సమావేశం కానున్నారు. పార్టీ పరిస్థితులపై ఆయన నేరుగా నేతలతో మాట్లాడనున్నారు. వాస్తవ పరిస్థితులను తెలుసుకోనున్నారని తెలుస్తోంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని స్థానాల్లో విజయం సాధించాలని చెబుతున్నా, అందుకు తగ్గ పరిస్థితులున్నాయా అంటే అను మానమే అంటున్నాయి రాజకీయ పరిస్థితులు. ప్రభుత్వంపై వ్యతిరేకత, నేతల మధ్య విబేధాలు సర్దుబాటు చేసుకుంటేనే పార్టీకి విజయ అవకాశాలుం టాయని పార్టీ నేతలంటున్నారు. ఇప్పటికే జిల్లా

జిల్లాకు వచ్చిన విజయసాయిరెడ్డికి తాళ్లపూడిలో ఆహ్వానిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

రాజకీయ పరిస్థితులు, నేతల మధ్య విబేధాలను ప్రభుత్వ నిఘా వర్గాలు ప్రభుత్వానికి, పార్టీ పెద్దలకు అందజేసినట్లు తెలుస్తుంది. రెండు రోజులు జరిగే ఈ సమావేశాల్లో నేతల మధ్య విబేధాలు సర్దుబాటు చేసి, విజయ అవకాశాల అన్వేషణ , విజయసాయి రెడ్డి చేస్తారా లేదా చూడాల్సి ఉంది..

మూడు నియోజకవర్గాల్లో విబేధాలు..!

వైసిపిలో జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో నేతల మధ్య విబేధాలు తారా స్థాయిలో ఉన్నాయి. నెల్లూరు నగరంలో ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్‌కు వ్యతిరేకంగా కొందరు నేతలున్నారు. ఎంఎల్ఎకి వ్యతిరేకంగా డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాద్ ఉన్నారు. ఇప్పటికే రెండు సార్లు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావలి, వెంకటగిరికి వచ్చిన సమయంలో కలిసి పనిచేయాలని ఆదేశించారు. వీరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. అవి సర్దుబాటు అయ్యే పరిస్థితులు కనిపించడం లేదు. నెల్లూరు నగరంలో వైసిపికి ప్రతికూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో నేతల మధ్య విబేధాలు తారా స్థాయిలో ఉన్నాయి. కావలి నియోజకర్గంలో అన్నదమ్ములా ఉన్న ఎంఎల్ఎ రామ్‌కుమార్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి మధ్య విబేధాలు, అటు తరువాత సుకుమార్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం తెలిసిందే. ఇక్కడ వైసిపికి ప్రతికూల పరిస్థితులుండగా, నేతల మధ్య విబేధాలు మరో సమస్యగా మారాయి. ఉదయగిరి నియోజ కవర్గంలో మేకపాటి సోదరుల మధ్య కుటుంబంలో వచ్చిన విబేధాలు తారా స్థాయిలో ఉన్నాయి. ఇదే సమయంలో చంద్రశేఖర్‌రెడ్డి పార్టీని వీడారు. ఆయన సోదరులు రాజ గోపాల్‌రెడ్డి ఇన్‌ఛార్జ్‌గా నియోజకవర్గంలో తిరుగుతు న్నారు. ఇదే సమయంలో ఆయనకు వ్యతిరేకంగా కొందరు ముఖ్యనేతలు తిరుగుబావుటా ఎగురవేశారు. పార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇప్పటికే పలుమార్లు సర్దుబాటు చేయడానికి ప్రయత్నాలు మొదలుపెట్టినా అవి ఫలితాలు ఇవ్వలేదని తెలుస్తోంది. నెల్లూరు లోకసభ నుంచి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పోటీ చేయనున్నారు. అన్ని నియోజ కవర్గ నేతలు సమన్వయంగా పనిచేయాలని ప్రయ త్నాలు చేస్తున్నారు. జిల్లా మంత్రి కాకాణి గోవర్ధ న్‌రెడ్డి కేవలం తన నియోజకవర్గానికి పరిమితమై పని చేస్తున్నారు. విజయసాయిరెడ్డి నేతల మధ్య సయోధ్య కుదిర్చి ఆపార్టీ విజయానికి ఏం చేస్తారో చూడాలి

రేపు సిపిఎం బహిరంగ సభ
ఎం ఎ గఫూర్, రమాదేవి రాక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం చేపట్టిన పాదయాత్రలు రేపు ముగియనున్నాయి. ఈ సందర్భంగా 13వతేదీ సాయంత్రం 5గంటలకు స్థానిక నర్తకి సెంటర్‌లో సిపిఎం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఈ సభకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ గఫూర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. ఈనెల 2న రామాయపట్నం,3న బసినేనిపల్లి, 6న వివిధులు నుంచి మూడు పాదయాత్రలు ప్రారంభం య్యాయి. 13వ తేదీ నాటికి మూడు పాదయాత్రలు నెల్లూరు చేరు కో నున్నాయి. 13సాయంత్రం 4 గంటలకు ఆత్మకూరు బస్టాండ్ నుంచి మూడు పాదయాత్రలు ర్యాలీగా నర్తకి సెంటర్‌కు రానున్నాయి. ఈ సభలో ప్రజలు, మేధావులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ కోరారు.

నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

విద్యుత్ బిల్లుల పెంపును వ్యతిరేకిస్తూ
ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

పేద, మధ్యతరగతి ప్రజలు కరెంటు బిల్లులను చూసి షాక్ కొట్టే పరిస్థితి నెలకొందని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ 34 ,35వ డివిజన్ లో చేపట్టిన సంఘీభావ సదస్సులో వందలాది మంది మహిళలతో కలిసి కరెంటు బిల్లులు మెడలో వేసుకొని నిరసన తెలియజేసిన కార్యక్రమం నిర్వహించారు. రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో కరెంట్ ఛార్జీలను పెంపుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ విద్యుత్ బిల్లులను మెడలో వేసుకొని వినూత్న రీతిలో నగరంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. 34, 35 డివిజన్ల పరిధిలోని టిడిపి నాయకులు , కార్యకర్తలు ఉన్నారు.

ఆటో కార్మికుల ఆవేదన..!
జీవన భృతికోసం పోరాటం


విఆర్‌సి సెంటర్ రోడ్డులో అడ్డంగా బోర్డులు ఏర్పాటుచేసిన దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు విఆర్‌సి సెంటర్‌లోని ఆటో కార్మికులు ఆందోళన నిర్వహించారు. స్థానిక ముత్తుకూరు బస్టాండ్ సెంటర్లో గత 30 సంవత్సరాలు నుంచి నిరుపేద కార్మికులు కుటుంబ జీవనోపాధి కోసం ఆటోలు నడుపుకుంటున్నారు. ఇందులో నిరుద్యోగ యువకులున్నారు. ఎన్నో ఏళ్లుగా ఆటో కార్మికులు ఇక్కడ నుంచి షేర్ ఆటోలు నడుపుకుంటున్నారు. ఇటీవల కాలంలో ఆటోల ధరలు భారీగా పెరిగిపోవడంతో ఫైనాన్స్ కంపెనీలు, వడ్డీలకు, అధిక వడ్డీలకు ఆటోలు కొనుగోలు చేసుకున్నారు. స్థానిక ముత్తుకూరు బస్టాండ్ సెంటర్ నుంచి నారాయణ మెడికల్ కాలేజీ, ముత్తుకూరు వెళ్లే మార్గంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు రోడ్డు పక్కన ఆటోలు పెట్టుకొని క్రమశిక్షణ యుతంగా నడుపుకుంటున్నారు. అటు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ఒకరి తరువాత ఒకరు వరుస క్రమంలో బాడుగలు తోలుకుంటున్నారు. ఆ మార్గంలో వెళ్లే పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా నడుపుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు ప్లానింగ్ ప్రకారం బిల్డింగ్ నిర్మాణాలు చేసుకున్నారు. అక్కడే వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఇటీవల ఓ భవన యజమాని, హోటల్ కోసం అద్దెకు ఇచ్చారు. ముందుకు బోర్డులు సర్దుబాటు చేసుకుంటూ రోడ్డు వద్దకు వచ్చారు. దాదాపు పది అడుగుల ముందుకు వచ్చి ఎవరికి అవకాశం ఇవ్వకుండా చేస్తున్నారు. రోజు ఆటోలు నడుపుకొని జీవిస్తున్నారు. కార్మికులు అక్కడ ఆటోలు పెట్టుకొకుండా బోర్డులు అడ్డం పెట్టారు. ఎంతో కాలంగా ఆటోలు నడుపుకుంటున్న కార్మికుల పరిస్థితి అర్థం చేసుకున్న కొందరు వ్యాపారులు ఆటోలు పక్కన పెట్టుకోవాలని చెప్పినా, హోటల్ యజమాని మాత్రం మున్సిపల్ స్థలం ఆక్రమించి, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. సిఐ వేమారెడ్డి పరిశీలించి, కార్మికులు, వ్యాపారులు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేసుకోవాలని చెప్పారు. ఆటో కార్మికులతో వివాదాలు పెట్టుకొని కేసులు పెడుతామని బెదిరిస్తున్నారని, తమ జీవనోపాధికి అవసరమైన విధంగా అధికారులు తమకు ఆటోలు నిలుపుకోవడానికి అవకాశం కల్పించాలని అధికారులను కోరారు. మున్సిపల్ అధికారులు స్పందించి ఆక్రమించిన స్థలం నుంచి బోర్డులు తీయిస్తే, గతంలోగా ఆటోలు ఎలాంటి ఇబ్బందులుండవని పెట్టుకోవచ్చునని కార్మికులు కోరుతున్నారు.

ఆవేదన వ్యక్తం చేస్తున్న కార్మికులు

385 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- గుడ్లూరు :మండలం, అమ్మవారిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 385 మందికి బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు ఆధ్వర్యంలో పర్యవేక్షణలో జరిగిన వైద్య శిబిరంలో 40 మందికి కంటి అద్దాలు 27 మందికి ఆరోగ్య శ్రీ పథకం కింద ఆపరేషన్లు ,13 మందికి కంటి ఆపరేషన్లు చేయించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రసాదు డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ రాహుల్ కృష్ణ ఉన్నారు.

రెవెన్యూ వసూళ్లపై దృష్టి సారించాలి..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి, కుళాయి, డ్రెయినేజీ , కమర్షియల్ భవనాల బకాయిల పన్నుల వసూళ్లపై దష్టి సారించి సచివాలయాలకు నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతం చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ అడ్మిన్ కార్యదర్శులకు ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అడ్మిన్ కార్యదర్శులు అందరూ ఆరోగ్యశ్రీ యాప్‌ను తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకొని ఉచిత వైద్య సేవలను అర్హులందరికీ అందించేందుకు కృషి చేయాలన్నారు. అదనపు కమిషనర్ కమీషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు 'సోమిరెడ్డి' పరామర్శ

పొదలకూరు : వ్యవసాయానికి కేవలం నాలుగు గంటల విద్యుత్ ఎలా సరిపోతుందని టిడిపి జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం మండలంలోని మర్రిపల్లిలో ఇటీవల మరణించిన గోగుల పెంచలమ్మ, చిట్టేపల్లిలోని కోవూరు జయమ్మ, సుబ్బమ్మ కుటుంబ సభ్యుల పరామర్శించారు. అనంతరం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. సోమిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే మంత్రి కాకాణి కండలేరు వద్దకు వెళ్ళి లిఫ్టు ద్వారా నీళ్ల అవసరం లేదని, కొందరు చేత చెప్పించి, ఆ లిఫ్ట్‌కు మంగళం పాడేశారన్నారు. నిమ్మకాయల కొట్లకు నిబంధనలకు విరుద్ధంగా వేలం నిర్వహించారన్నారు. టిడిపి మండల అధ్యక్షులు తలచీరు. మస్తాన్ బాబు ,పట్టణ అధ్యక్షులు బొద్దు లూరు మల్లికార్జున్ నాయుడు, బక్కయ్య నాయుడు సుధాకర్ రెడ్డి, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, వి రామకష్ణయ్య గౌడ్, ప్రభాకర్ పాల్గొన్నారు

పరామర్శిస్తున్న 'సోమిరెడ్డి'

అమృత కలశ యాత్ర..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించేలా అమత కలశ యాత్రను నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. ఆజాది కా అమత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నా భూమి నా దేశం రెండవ విడత అమత కలసి యాత్ర బుధవారం నెల్లూరు రూరల్, సిటీ నియోజకవర్గాలలో ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.

పేదలకు భోజనం పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :ఆకలితో ఉన్న వారి ఆకలిని తీరుద్దాం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా బుధవారం చీదెళ్ల ప్రసాదు, లక్ష్మి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి పిల్లలసహకారంతో కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకషి మానసిక విక లాంగుల ఆశ్రమంలో భోజనం ఏర్పాటు చేశారు. ఆ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు.

ఇంటింటా కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో పట్టణంలోని 2వ వార్డ్ జనార్ధన కాలనీలో బాబుతో నేను కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు, స్కిల్ డెవలప్మెంట్ కేసులో వాస్తవాలు, జగన్ కుట్రల గురించి కరపత్రాల ద్వారా వివరించారు. వార్డు అధ్యక్షుడు షేక్ నాగూర్, వార్డు నాయకులు షేక్ కాలేషా, యర్రా ముసలయ్య, షేక్ వెంకటేష్, వంశి, షేక్ నాయబ్ రసూల్, తిరుమలశెట్టి మధు, పార్టీ ముఖ్య నాయకులు పువ్వాడి కోటయ్య, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి ఉన్నారు.

బాలికల దినోత్సవం

నెల్లూరు :నగరంలోని డికె ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ఎ.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.హీన సుజన్, అడిషినల్ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్‌కె ఖాదర్‌వల్లి, బి.సురేష్, డికె కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కరుణకుమారి ఉన్నారు.

మత్స్య కారేతర ప్యాకేజీ
బకాయిలను వెంటనే చెల్లించాలి
సిపిఎం డిమాండ్

ముత్తుకూరులో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం మోహన్‌రావు

ప్రజాశక్తి-వెంకటాచలం

మత్స్యకారేతర ప్యాకేజీ బకాయిలను వెంటనే చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం ముత్తుకూరు మండలంలో సిపిఎం పాదయాత్ర బందం పంటపాలెం ముత్తుకూరు, మామిడిపూడి, నేలటూరు ,పైనాపురం గ్రామాలలో పర్యటించింది. ముత్తుకూరులోని శ్రామిక భవన్ సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు జెండాను సిఐటియు జిల్లా కోశాధికారి కె. పెంచల నరసయ్య ఆవిష్కరించారు. ముత్తుకూరు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తాండ్ర శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు పాదయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముత్తుకూరు సెంటర్లో సభ జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. మోహన్ రావు, గోగుల శ్రీనివాసులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, ఆలూరు తిరుపాలు, టి శివకుమారి, గడ్డం అంకయ్య, ప్రసంగించారు.

మత్స్య కారేతర ప్యాకేజీ బకాయిలను వెంటనే చెల్లించాలని, కాలుష్యపు కోరల్లో చిక్కుకున్న గ్రామాల ప్రజలకు నష్టపరిహారంగా ప్రతి కుటుంబానికీ 25 కేజీల బియ్యం, నెలకు రూ.3వేలు ప్యాకేజీని అందించాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాలలో వందలాది మంది మహిళలు పాదయాత్ర బందానికి ఘనంగా స్వాగతం పలికారు. సిపిఎం నాయకులు నక్క రాధయ్య, కాల్తిరెడ్డి రమణమ్మ, కొండా ప్రసాద్, ఆటో యూని యన్ జిల్లా అధ్యక్షులు ఎంవి రాజా పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు :పాలక ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి అవకాశ వాద రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. మోహన్ రావు విమర్శించారు. నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధి కోరుతూ జరుగుతున్న పాదయాత్రలో భాగంగా 6 రోజు ముత్తుకూరు మండలం, పైనాపురం నుంచి బుధవారం సాయంత్రం తోటపల్లి గూడూరు మండలం వరకవి పూడిలో ప్రవేశించింది. పాదయాత్ర బందానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు మారాబోయిన రాజా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మోహన్ రావ్ మాట్లా డుతూ ఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినా దళిత, గిరిజన కాలనీల అభివద్ధిని, ప్రజా సమస్యలని విస్మరిస్తున్నాయన్నారు. సముద్ర తీర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీల నుంచి వెలువడే కాలుష్యపు కోరల్లో ప్రజలు విలవిలలేడుతున్నారన్నారు. కాలుష్యపు కోరల నుంచి ప్రజల ఆరోగ్యాలను కాపాడల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల ప్రాణాలతో ఆడుకొంటున్నారని ధ్వజమెత్తారు. సిపిఎం ఆధ్వర్యంలో జరుగు తున్న పాద యాత్రలలను జయప్రదం చేయా లని రాజా కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగుల శ్రీని వాసులు, ఆలూరి తిరుపాలు, టివివి ప్రసాద్, కె. పెంచల నర సయ్య, గడ్డం అంకయ్య, ఎస్ ఎఫ్‌ఐ నాయకులు శ్రీను, నరేం ద్ర, అశ్విన్, ఆటో యూనియన్ అధ్యక్షులు పరశు రామయ్య, మండల నాయకులు కాంతి రెడ్డి, రవణమ్మ, పచ్చ మధు ఉన్నారు.

తోటపల్లిగూడూరు మండలంలో..

కొనసాగుతున్న న్యాయవాదుల దీక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : క్రింది స్థాయి బార్ అసోసియేషన్‌లను సంప్రదించకుండా స్టేట్ బార్ అసోసియేషన్ ఏక పక్షంగా పెంచిన సంక్షేమ స్టాంప్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ, కక్షిదారులకు భారం తగ్గించాలని కోరుతూ కందుకూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షలు మూడో రోజుకు చేరాయి. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యం.మల్లిఖార్జున రావు మాట్లాడుతూ ఈ పెంపు వలన కక్షిదారులపై భారం పడుతుందనాన్రు. సీనియర్ న్యాయవాది బెజవాడ కష్ణయ్య కొత్తూరి.హరి కోటేశ్వరరావు, పోకూరి కోటయ్య సి.హెచ్.హరి కష్ణ మామిడాల మాల్యాద్రి దీక్షలో పాల్గొన్న న్యాయవాదులకు పూలమాలలు వేసి శిబిరాన్ని ప్రారంభించారు. దీక్షలో కె.మల్లిఖార్జునరావు, ముప్పవరపు కిషోర్ సి.హెచ్ నాగేంద్ర శర్మ, చెనికల.రమేష్, షేక్ మస్తాన్ వలీ, కరణం అరవింద్, పెట్లూరి మురళి, ఎ.వి.సుబరామయ్య, సి.హెచ్ రవీంద్ర ,సి.రాఘవేంద్రరావు పాల్గొన్నారు. సంఘీభావం ప్రకటించిన వారిలో సీనియర్ న్యాయవాదులు పి.భాస్కర్ రావు, వలేటి శ్రీధర్ నాయుడు, బి.వి.మురళీకష్ణ, గౌడిపేరు కోటేశ్వరరావు,టి.అరుణ, బొందు రోశయ్య ,లింగాబత్తిన బ్రహ్మయ్య ,చుండి మురళి, రాధాకష్ణ తదితరులు ఉన్నారు. ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామనిబార్ అసోసియేషన్ సెక్రటరీ యస్.పవన్ కుమార్ తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు విప్రనారాయణ బుధవారం ఘనంగా సన్మానించారు. అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి, ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ ఈవో ఈవో ఎం రాంబాబు వ్యవహరించారు. పాఠశాలకు విప్రనారాయణ అందించిన సేవలను కొనియాడారు. పాఠశాలకు విరాళాలు ఇప్పించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగినదని కొనియాడారు. డిప్యూటీవో మాట్లాడుతూ విప్ర నారాయణ అనేక సైన్స్ కార్యక్రమంలో విద్యార్థుల చేత ప్రయోగాలు చేయించి వాటిని ప్రదర్శింప చేశారని జిల్లా స్థాయిలో బహుమతులు సాధించినట్లు తెలిపారు. స్టాఫ్ సెక్రటరీ పెరుగు ప్రసాదు, సీనియర్ ఉపాధ్యాయులు దామా లక్ష్మీనారాయణ, సందాని బాషా, మురళీకష్ణ బాపయ్య. మూర్తి, శేషగిరి ,మస్తానయ్య ఉన్నారు.

రిలే నిరాహార దీక్షలు చేస్తున్న న్యాయవాదులు

ప్రజారోగ్యానికి పెద్దపీట

తోటపల్లిగూడూరు :ప్రజల ఆరోగ్యానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎంపిపి ఉప్పల స్వర్ణలత పేర్కొన్నారు. మండలంలోని వరకువిపూడి గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. వైసిపి నాయకులు, సర్పంచ్ ఇసనాక రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపిడిఒ కన్నం హేమలత, తహశీల్దార్ లావణ్య పాల్గొన్నారు. వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు.

గురుకుల పాఠశాలలపై చిన్నచూపు : టిడిపి

తోటపల్లిగూడూరు :పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే గురుకుల పాఠశాలపై సిఎం జగన్మోహన్ రెడ్డి చిన్నచూపు చూస్తున్నారని టిడిపి తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం కమిటీ కార్యదర్శి కొణతం రఘుబాబు విమర్శించారు. మండలం నరుకూరులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014-19 మధ్య మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 15 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారని రఘుబాబు చెప్పారు. అయితే జగన్మోహన్ రెడ్డి తన పాలనలో కేవలం ఒక్క గురుకుల పాఠశాలనే ఏర్పాటు చేశారన్నారు. టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

కందుకూరు : కందుకూరు టౌన్ జనార్ధన కాలనీ వోల్టేజ్ సమస్య తీర్చేం దుకు కందుకూరు ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అత్తంటి వీరయ్య ఆధ్వర్యంలో 20 లక్షల వ్యయంతో ఒక నూతన 100 కె.వి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. కందుకూరు టౌన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి యం రాఘ వేంద్రరావు, ఎఇ నరసిహం కందుకూరు టౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

మాల్యాద్రికి ఘన నివాళి

ప్రజాశక్తి-కందుకూరు :జర్నలిస్టు రంగంలో కసుకుర్తి మాల్యాద్రి ప్రయాణం అమోఘమైనదని కందుకూరు జర్నలిస్టులు ప్రశంసించారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సీనియర్ పాత్రికేయులు కసుకుర్తి మాల్యాద్రి సంతాప సభ యర్రంశెట్టి ఆనందం మోహన్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సంతాప సభలో దళిత సంఘ నాయకులు పాలేటి కోటేశ్వరరావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఒంగోలు మీడియా మిత్రులు శరత్, శ్రీను, కందుకూరు విలేకరులు ఉప్పుటూరి మాధవరావు, కొంగల నాగరాజు, నాగభూషణం, కిష్టాఫర్, గౌడపేరు రాము, చక్కా కేశవ, ద్రోణాదుల అశోక్ మాట్లాడారు. పాత్రికేయ రంగంలోనే కాకుండా పి.డి.ఎస్.యు లో రాష్ట్ర స్థాయిలో నాయకత్వం వహించి అనేక సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తి అన్నారు. కొనియాడారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు లేసి నివాళు లర్పించారు. జర్నలిస్టులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పొగాకు రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు - 1 వేలం కేంద్రయిఎం ప్రత్యామ్నాయ పంటల పై పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ఎం లక్ష్మణరావు ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భం లక్ష్మణరావు మాట్లాడుతూ పొగాకు రేట్లు వివిధ దేశాల్లో దిగుబడి, నాణ్యత వంటి అనేక అంతర్జతీయ అంశాలపై ఆధారపడి ఉంటాయన్నారు. పొగాకు ధరలు సుస్థిరమైన. ఆదాయ వనరురిగణించ వద్దని తెలిపారు. పొగాకు బోర్డు అనుమతించిన విస్తీర్ణం ఒక బ్యారన్ కు 2.9 హెక్టార్లు అని, అనుమతించిన పంట 3650 కేజి లు మాత్రమే పండించాలని తెలిపారు. కెవికె దర్శి సైంటిస్ట్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ పొగాకు కు ప్రత్యా మ్నాయం గా చిరు ధాన్యాలు అయిన రాగి,జొన్న అలాగే మినుము, శనగ వంటి పంటలు వేస ుకోవాలని తెలిపారు. హార్టికల్చర్ ప్రొఫెసర్ శారద మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారి వి రాము గారు, వేలం నిర్వహణ అధికారులు చైన్ రామ్ మీనా గారు, రాజగోపాల్, పొగాకు బోర్డు సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న పొగాకు బోర్డు అధికారులు

'బీద'తో జనసేన నేతలు భేటి

ప్రజాశక్తి-నెల్లూరు :టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ తో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. బుధవారం స్థానిక మాగుంట లే అవుట్ ప్రాంతంలోని బీద రవిచంద్ర నివాసానికి విచ్చేసిన జనసేన నేతలు ఆయ నను శాలువా తో సన్మానించి పుష్ప గుచ్ఛం అందించారు. నాయకులు మాట్లాడుతూ ఈ మర్యాదపూర్వక భేటీ లో చంద్రబాబు అక్రమ అరెస్టు,వైసీపీ ప్రభుత్వ అసమర్థత, జగన్మోహన్ రెడ్డి నియంతత్వ పోకడలు, జిల్లా లో స్థానిక సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలు, భవిష్యత్తు ఉమ్మడి కార్యాచరణ పై చర్చించారు. ప్రజా సమస్యల పై కలిసి పని చేయాలని నిర్ణయించారు. అనంతరం జనసేన నేతలను బీద రవిచంద్ర సన్మానించారు. ఈ భేటీలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు సుజయ్ బాబు, చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు కొట్టే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీద రవిచంద్రతో భేటీ అయిన జనసేన నేతలు

'మెడికవర్'లో ఆర్థరైటీస్‌పై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రపంచ ఆర్థరైటీస్‌పై దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడికవర్ వైద్యులు అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ సదస్సులో డాక్టర్ కె.శశిధర్‌రెడ్డి మాట్లాడారు. ఆర్థరైటిస్ వచ్చినప్పుడు జీవనశైలిలో మార్పులు చేసుకోవాలన్నారు. తక్కువ ప్రభావ వ్యాయామాలు కీళ్ళలో కదలిక శ్రేణిని మెరుగుపరచడానికి, కదలికను పెంచడానికి సహాయపడతాయని తెలిపారు. వ్యాయామం కూడా కండరాలను బలోపేతం చేయవచ్చు, కీళ్ళ నుండి ఒత్తిడిని తగ్గించడానికి దోహదప డతాయన్నారు. సున్నితమైన యోగాను కూడా ప్రయత్నించవచ్చుని, తగినంత నిద్ర పోవాలని, నొప్పి, అలసట తగ్గించడానికి ఇది సహాయపడుతుందన్నారు. ఐస్ ప్యాక్స్ వాపు లేదా నొప్పి తగ్గించడానికి సహాయపడుతుంది. కండరాల నొప్పికి వ్యతి రేకంగా సమర్థవంతంగా పని చేస్తుందన్నారు. అనంతరం వ్యాధి లక్షణాలను తెలియజేశారు. అర్థరైటిస్‌లో ప్రధానంగా ఆస్టియో ఆర్థ్రయిటిస్, రుమటాయిడ్ ఆర్థ్రయిటిస్ అని రెండు రకాలు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా వద్ధాప్యంలో మోకాలు, తుంటి కీళ్ల అరగటం వల్ల ఆస్టియో ఆర్థ్రయిటిస్ సమస్య వస్తుందన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ కె.శశిధర్‌రెడ్డి

రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల)

ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన మొదటి రోజు నుంచి ప్రతి కుటుంబాన్ని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి, సంక్షేమం బాటలో నడిపేందుకు ఆహర్నిశలు శ్రమించారని, ఇప్పటి వరకు అందజేసిన ప్రజా సంక్షేమం, అభివృద్ధి ట్రైలర్ మాత్రమే నని, రానున్న రోజుల్లో ప్రజలకు మరింత ఎక్కువగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందజేస్తారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం మడపల్లి సచివాలయంలో పరిధిలో రెండవ రోజు ఎంఎల్ఎ మేకపాటి పర్యటించారు. తొలుత గ్రామంలోని దర్గా, రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంఎల్ఎ అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందచేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి గడపలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందచేసిన సంక్షేమ పథకాలను స్వయంగా ప్రజలకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపిన పలు సమస్యలను అధికారులకు తెలిపి సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామానికి చెందిన ఓ వికలాంగుడు తమకు పింఛన్ నగదు పెంపుదల చేసి అందించాలని కోరడంతో అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలతో ప్రజలంతా జగనన్న నాయకత్వాన్నే కోరుకుంటున్నారని తెలిపారు. రానున్న 2024 ఎన్నికల్లో ప్రతిపక్షాలకు సున్నా స్థానాలు ఎందుకు వస్తాయో ప్రజలే చెబుతారన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి ప్రజలకు సంక్షేమాన్ని అందించేందుకు వ్యవస్థలను మాత్రమే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి క్యాంపులను ఏర్పాటు చేసి వేలాది రూపాయలు ఖర్చు అయ్యే వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నారన్నారు. గతంలో ప్రతిపక్ష పార్టీలు నాలుగు సంవత్సరాల పాటు ప్రజాసంక్షేమాన్ని మరచి ఆఖరి సంవత్సరంలో మహిళలకు పసుపు కుంకుమ లాంటి పథకాన్ని పెట్టి రూ.10 వేలు అందజేశారన్నారు. ఆ సమయంలో కూడా రూ.20వేల కోట్ల బిల్లులను నిలుపుదల చేసినట్లు వివరించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ మొదటి రోజు నుంచే నెరవేర్చుకుంటూ వచ్చారని తెలిపారు. ప్రజల మద్దతుతో మరెంతగా సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ గోతం వెంకటసుబ్బయ్య, జెడ్‌పిటిసి పీర్ల పార్థసారథి, జెసిఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్ రెడ్డి, సర్పంచ్ మద్దాల వెంకటమ్మ, వైస్ సర్పంచ్ పూనూరు మాలకొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వింటున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

దగదర్తిలో అభివృద్ధి శూన్యం : సిపిఎం

ప్రజాశక్తి-దగదర్తి

రాజకీయ నాయకుల అసమర్థత వల్ల, అధికారుల నిర్లక్ష్యం కారణంగా అన్నిరంగాల్లో వెనుకబడిన దగదర్తిలో అభివృద్ధి శూన్యమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. బుధవారం బిట్రగుంట నుంచి బయల్దేరి ఉలవపాళ్లలో దగదర్తి సిపిఎం నాయకులు పూలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అక్టోబర్ 2 నుంచి 13వ తేదీ వరకు రామాయపట్నం పోర్టు నుంచి నెల్లూరు వరకు పాదయాత్ర కొనసాగుతుందని వారు తెలిపారు. అల్లూరు నియోజకవర్గం ఎంఎల్ఎ సిపిఎం నేత జక్కా వెంకయ్య ఉన్న సమయంలో దగదర్తి, బోగోలు మండలాల రైతులకు సాగునీరు లేక పంట పొలాలు బీడుగా మారిపోతున్న విషయాన్ని గమనించి వెంటనే బీడీ పొలాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో అప్పటి అధికారులతో మాట్లాడి దగదర్తి, మంగమూరు కాలవను తవ్వించి, సుమారు 32 చెరువులకు సాగునీరు అందించిన మహనీయుడని కొనియాడారు. రామాయపట్నం పోర్ట్‌ను కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి చేయాలన్నారు. ఉపాధి పథకం కింద పనిచేసే వ్యక్తులకు రోజువారి వేతనం రూ.600 పెంచాలని వారి డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని దినాలను పెంచాలని కోరారు. రామాయపట్నం పోర్టు అనుసంధానంగా పరిశ్రమల ఏర్పాటు, మెట్ట ప్రాంతాలకు అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. దామవరంలో విమానాశ్రయం కోసం 1371 ఎకరాల్లో సేకరించారని తెలిపారు. ఇంతవరకు కొంతమంది పరిహారం ఇవ్వకుండా ఇప్పటికీ కాళ్లు అరిగేలా తిరుగుతున్న అధికారులు మాత్రం పట్టినట్టుగా వ్యవహరించడం దారుణమన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారుల దృష్టి సారించి రైతులకు వెంటనే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించి జిల్లాని అభివృద్ధి పథంలో నడపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు రెహనాబేగం, మండలం నాయకులు కర్ర పోలయ్య, గోపసాని రమేష్, చల్లా మాల్యాద్రి, గొల్లపల్లి వెంకటరమణయ్య, గోపసాని మధు, గోపసాని రవి, మంద శీనయ్య, కాలేషా, మహేష్, రామాంజులు, తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు ఘనస్వాగతం పలుకుతున్న నాయకులు

సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపిడిఒ ఎ.వి. కె.సుధాకర్ బాబు సూచించారు. బుధవారం మండలంలోని మారంరెడ్డి పల్లి, పబ్బులేటిపల్లి సచివాలయాలను తనిఖీ చేసి హాజరు, మూమెంట్ రిజిస్టర్ సిబ్బంది విధి నిర్వహణ రిజిస్టర్లను పరిశీలించారు. ప్రతిఒక్క సచివాలయ సిబ్బంది పనివేళలలో సచివాలయంలో అందుబాటులో ఉండాలన్నారు. బయోమెట్రిక్ అటెండెన్స్ కచ్చితంగా వేయాలని సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు అందరూ అందుబాటులో ఉండి స్పందన కార్యక్రమం నిర్వహించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి ఉద్దేశించిన పంచాయతీ డెవలప్‌మెంట్, ఇండెక్స్‌పై అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదరికం లేని మెరుగైన జీవనోపాధుల కల్పన ఆరోగ్యకరమైన గ్రామం, సమృద్ధి అయిన నీటి సరఫరా గల గ్రామం స్వచ్ఛ గ్రామం, చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ సామాజిక భద్రత కలిగిన గ్రామం, గుడ్ గవర్నెన్స్ గల గ్రామం మొదలైన అంశాలతో అన్ని గ్రామ పంచాయతీలు ప్రగతి సాధించే విధంగా సమన్వయంతో పనిచేసే గ్రామాల అభివృద్ధికి అధికారులు తోడ్పడాలని తెలియజేశారు. కాబట్టి గ్రామ పంచాయతీ లేకుంట సంబంధించిన సమాచారాన్ని మండల స్థాయి అధికారులు అందరూ అధికారులు అందరూ పంచాయతీ కార్యదర్శులను తెలియజేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఉషారాణి, ఆర్థుబ్యూసన్ ఏఈ నయీమ్, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

సిఐ గిరిబాబుకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి : సిఐ వేల్పుల గిరిబాబును బుధవారం స్థానిక జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సందిరెడ్డి రామారావు ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టినందుకు ఎస్‌పి డాక్టర్ తిరుమలేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా సిఐ ప్రశంసా పత్రం అందుకోవడం అభినందనీయమన్నారు. మంగళవారం జరిగిన క్రైమ్ సమీక్ష సమావేశంలో సిఐ గిరిబాబు చేసిన సేవలను ఎస్‌పి గుర్తించి సత్కరించడం హర్షించదగ్గ విషయమన్నారు. వరికుంటపాడు మండలంలో ఇటీవల జరిగిన బాలిక అత్యాచార కేసులో నిందితుడిని తక్కువ సమయంలో వల పన్ని పట్టుకొని అరెస్ట్ చేసినందుకు ఆయనకు అభినందనలు తెలిపారు.

ప్రత్యామ్నాయ భూమి కల్పించాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : నూతనంగా నిర్మించబోతున్న జాతీయ రహదారిలో కోల్పోయిన అగ్నిమాపక కార్యాలయ భూమికి ప్రత్యామ్నాయ భూమిని ఏర్పాటు చేయాలని తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డికి అగ్నిమాపక అధికారి ఎ.చంద్రమౌళి వినతి పత్రం అందజేశారు. బుధవారం స్థానిక తహశీల్దార్‌తో ఆయన మాట్లాడుతూ సీతారాంపురం నుండి దుత్తలూరు వరకు నూతనంగా నిర్మించబోతున్న జాతీయ రహదారికి భూమిని కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ భూమిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జాతీయ రహదారిలో కోల్పోయిన 60 సెంట్ల భూమికి బదులు ప్రత్యేక భూమిని గుర్తించి ఆ శాఖకు స్వాధీనం చేస్తామన్నారు.

స్వామినాథన్‌కు భారతరత్న ఇవ్వాలి

ప్రజాశక్తి-కావలి : హరిత విప్లవ పితామహుడు ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త పద్మవిభూషణ్ డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్‌కు భారతరత్న పురస్కారాన్ని అందజేయాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎంఎస్ స్వామినాథన్ మరణం భారతదేశానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు వారిని స్ఫూర్తిగా తీసుకొని భారతదేశ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. పార్లమెంట్ సభ్యులు ఆయనకు భారతరత్న పురస్కారం కోసం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలన్నారు.

వేలిముద్ర లేకుండా రేషన్ పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి : రేషన్ సరుకుల పంపిణీలో ఆన్‌లైన్ వేలిముద్రతో తలెత్తుతున్న ఇబ్బందుల వల్ల, వేలిముద్ర లేకుండా వీఆర్‌ఒ సమక్షంలో రేషన్ ఇవ్వాలని తహశీల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి ఆన్‌లైన్ సమస్య తలెత్తడంతో సరుకుల పంపిణీలో రేషన్ కార్డుదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆన్‌లైన్ సంబంధం లేకుండా వీఆర్‌ఒ సహాయంతో సరుకులు ఇవ్వాలని సిబ్బందికి ఆదేశించారన్నారు.

నేడు జిల్లా అధికారులు రాక..

ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని చెక్క నగిషీ కేంద్ర సందర్శనకు ఒడిఒపి బృంద సభ్యులు గురువారం రానున్నట్లు జిల్లా హ్యాండ్ లూమ్ టెక్స్‌టైల్ అధికారులు ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు చెక్క నగిషీ కేంద్రానికి చేరుకుని వారు చేసిన కళాకృతి నగిషీలను పరిశీలిస్తారన్నారు. అనంతరం చెక్క నగిషీ సభ్యులతో సమావేశం అవుతారని తెలియజేశారు.

వృద్ధులకు భోజనం వితరణ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని డివైఎఫ్ఐ అధ్యక్షుడు, చాముండేశ్వరి దాబా అధినేత చిమకుర్తి శ్రీనివాసులు రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బాహుళ్ వృద్ధుల ఆశ్రమంలోని 50 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి నేత మాజీ ఎంపిటిసి శ్రీహరికోట ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాసు రెడ్డి ఇలాంటి కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో స్వర్ణ శ్రీనివాసులు రెడ్డి, అర్జున తులసి రామ్, సునీల్, మన్సూర్ నాని తదితరులు పాల్గొన్నారు.

బ్లడ్‌గ్రూప్ నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-కావలి : ప్రతి విద్యార్థి తమ రక్త గ్రూపును తెలుసుకుని, రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలని జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉచితంగా రక్తపరీక్షలు నిర్వహించిన రెడ్‌క్రాస్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ -1, 2 ప్రోగ్రాం ఆఫీసర్లు పి.భాస్కర్‌రావు, ఎస్.కె.అయూబ్ అహ్మద్ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆర్ మాల్యాద్రి, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

హై కోర్టు ఉత్తర్వులతో 'మీ సేవ' ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : గతంలో చెన్నాయపాలెంలో అక్రమాలు జరిగాయని కావలి తహశీల్దార్, ఆర్‌డిఒ ప్రెమిసెస్ సీల్ వేసి మూసివేసిన కావలి పట్టణం జనతాపేటలోని మీసేవ సెంటర్ బుధవారం హైకోర్టు ఉత్తర్వులతో తిరిగి ప్రారంభమైంది. కావలి పట్టణంలోని జనతాపేటలోని మూత పడ్డ "రాణి ప్రియాంక" మీ సేవ సెంటర్ బుధవారం తిరిగి ప్రారంభమైంది. గత జూన్‌లో తహశీల్దార్ ఈ సెంటరును తనిఖీ చేసి సీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వు మేరకు బుధవారం తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది షాపు సీల్ తొలగించి నిర్వాహకులకు తిరిగి అప్పగించారు.

ఘనంగా 'పవనిజం డే'

ప్రజాశక్తి-కావలి : జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించి, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసేన నాయకులు సంయుక్తంగా బుధవారం "పవనిజం డే" కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, కావలి టౌన్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ రిషికేష్, రూరల్ ఫ్యాన్స్ అధ్యక్షుడు గుడిపల్లి వెంకయ్య మాట్లాడారు. కార్యక్రమంలో వీర మహిళలు చంద్రకళ, సమీర, ప్రసన్న, పద్మ, జ్యోతి, ఈశ్వరమ్మ, గోసుసాని, జనసేన నాయకులు సమ్మెట వేణు, సుబ్బయ్య, పోట్లా సాయి, కృష్ణయ్య, బిలిశెట్టి వెంకటేశ్వర్లు, బాబూరావు, వెంకయ్య, సురేశ్, తిరుమల శెట్టి సుధీర్, మల్లి, జానీ, జిలానీ, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ స్కీములపై అవగాహన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని మైపాడు పోస్ట్ ఆఫీసులో పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సొంపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జనంలోకి వెళ్లి మనం అనే కార్యక్రమం ద్వారా పోస్టల్ స్కీములపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మైపాడు గ్రామంలో పోస్ట్ షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో పోస్టల్ అధికారులు రఘురామరాజు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కావలి రూరల్ : తాగిన మత్తులో గడ్డి మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన కావలి మండలం పరిధిలోని మంగళపురం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు.. పోతిరెడ్డి పోలయ్య (35) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు, భార్య విజయమ్మ ఒక కుమారుడు సంతానం ఉన్నట్లు, మృతుడు పోలయ్య మంగళవారం (నిన్నటి రోజు)న తాగిన మత్తులో ఏమి తాగుతున్నాడో తెలియని స్థితిలో పొలానికి తెచ్చి పెట్టుకొని ఉన్న గడ్డి మందు తాగినట్లు తెలిపారు. నెల్లూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం చనిపోయినట్లు తెలిపారు. కావలి రూరల్ ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఇసుక అక్రమ రవాణాను అరికట్టి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల రైతు సంఘం నాయకులు సిద్ధవరపు ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం లేబూరు గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను సిపిఎం నేతలతో కలిసి అడ్డుకున్నారు. అనంతరం గ్రామ సచివాలయంలో గ్రామస్తులతో కలిసి అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్నా పోర్లు కట్ట నుండి యథేచ్ఛగా ఇసుకను తరలిస్తుంటే అధికారులు మామూళ్ల మత్తులో తులతూగుతూ పట్టించుకోవడం లేదన్నారు. ఇసుక అక్రమ రవాణా ముదివర్తిపాలెం నుండి లేబూరు గ్రామం మీదుగా రాత్రింబవళ్లు తేడా లేకుండా పలు ప్రాంతాలకు అధిక స్పీడుతో ట్రాక్టర్లు వెళ్తున్నాయన్నారు. పాఠశాలకు వెళ్లే పిల్లల నుండి కాలినడకన వెళ్లే పాదచారులు వరకు అందరూ తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాలను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో లేబూరు కార్యదర్శి రవీంద్ర, కరిముల్లా, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌ను పట్టుకున్న సిపిఎం నాయకులు

వైసిపి జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

వైఎస్ఆర్‌సిపి కంచుకోటగా పేరుగాంచిన కొమరిక గ్రామంలో సీనియర్ నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైసిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి విచ్చేసి జెండాను ఆవిష్కరించారు. కొమరిక గ్రామానికి చెందిన గూటం వెంకట్ శేషయ్యకు ఫిష్‌ఆంధ్ర స్కీం మంజూరు కాగా బుధవారం వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపిపై మక్కువతో పార్టీని ప్రారంభించిన రోజు నుండి ఇప్పటివరకు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తూ, ఉన్న ఏకైక నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డి అని కొనియాడారు. ఎప్పటికప్పుడు గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తూ, అహర్నిశలు గ్రామం కోసం పాటుపడుతున్న వ్యక్తి ప్రభాకర్ రెడ్డి అన్నారు. అన్ని విధాల కొమిరిక గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభాకర్ రెడ్డిని ఆయన అభినందించారు. మత్స్యకారులకు ఉపాధి కల్పించేందుకు, మంచి చేపలను పౌరులకు అందించేందుకు ఫిష్ ఆంధ్ర స్కీం ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయుకులు మాజీ మండల అధ్యక్షులు కైలాసం ఆదిశేషారెడ్డి, ఎంపిటిసి చెన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షులు గూడూరు శివకుమార్ రెడ్డి, వైస్ సర్పంచ్ కొండవీటి సురేంద్ర, గూడూరు సురేష్ రెడ్డి, బండ్ల జనార్ధన్, చేవ్వూరు మల్లికార్జున, వేణుంబాక మహిధర్ రెడ్డి, నాగేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-కావలి

కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన విధంగా పాఠశాల విద్యార్థులకు బుధవారం జన విజ్ఞానవేదిక (జెవివి) ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని, 8వ వార్డు మున్సిపల్ హైస్కూల్లో ' పోస్టల్ శాఖలో డిజిటల్ ఇండియా' అనే అంశంపై 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలను పోస్ట్ మాస్టర్ ఎ.వి.కృష్ణయ్య, డిప్యూటీ పోస్ట్ మాస్టర్ ఎమ్ జి కె.సాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని, సుజాత పోటీలను ప్రారంభించారు. డిజిటల్ ఇండియా పోస్టల్ శాఖలో ఎన్ని విధాలుగా ఆచరణలో ఉన్నది, గ్రామ స్థాయికి విస్తరించడానికి ఏ విధానాలు ఉపకరిస్తాయో తెలుపుతూ వ్యాసాలు రాయాలని వివరించారు. ప్రథమ బహుమతి రూ.25వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలు, తృతీయ బహుమతిగా రూ.5వేలు ఉంటుందన్నారు. పోస్ట్ మాస్టర్ కృష్ణయ్య సుకన్య సమృద్ధి యోజన, పిపిఎఫ్, కార్యక్రమం, మహిళాసమ్మాన్ సేవా డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, సేవింగ్స్ అకౌంట్లను గురించి తెలియజేశారు. కావలి జెవివి ఉపాధ్యక్షురాలు సి.శారద అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పోటీతత్వం పెంచి, ప్రగతి పథంలో దూసుకుపోతున్న డిజిటల్ రంగంలో మార్పు చేర్పులను రేపటి తరమైన విద్యార్థులు అవగాహన చేసుకోవడం ఎంతో అవసరమన్నారు. తదనంతరం జరిగిన "అంతర్జాతీయ బాలికా దినోత్సవ" సదస్సులో పాఠశాల విద్యార్థులందరూ పాల్గొన్నారు. జెవివి ఉపాధ్యక్షులు కల్లయ్య మాట్లాడుతూ మహిళలు అభివృద్ధిలో ముందుకు దూసుకుని వెళ్తున్నారన్నారు. అన్ని రంగాలలో తమ సమర్థతను నిరూపించుకుంటున్నారని తెలిపారు. ప్రధాని ఇందిర, తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత చేసిన మహిళాభివృద్ధి పథకాల గురించి తెలియజేశారు. పాఠశాల 10వ తరగతి విద్యార్థిని రితిక మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికా దినోత్సవ సందేశ మిచ్చింది. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుజాత మాట్లాడుతూ నేటి విద్యార్థులను బహుముఖంగా తీర్చిదిద్దడంలో తమ సిబ్బంది ఇస్తున్న సహకారం ఎనలేనిదని చెపుతూ తమ పాఠశాలను ఈ ఆజాదీకా అమృత్ మహోత్సవ్ – డిజిటల్ ఇండియా, అంతర్జాతీయ బాలికా దినోత్సవాల కార్యక్రమాలను నిర్వహించడానికి ఎంపిక చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యాసరచనలో ప్రతిభ కనబరచిన రితికకు జనవిజ్ఞాన వేదిక ప్రత్యేక బహుమతినిచ్చి అభినందించింది. ఉపాధ్యక్షులు కల్లయ్య, ట్రెజరర్ టి.సుబ్బరామశర్మ, కార్యవర్గ సభ్యులు కె.జాన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నపోస్ట్ మాస్టర్ ఎ.వి. కృష్ణయ్య

జగనన్నకు అండగా నిలుద్దాం..

ప్రజాశక్తి-జలదంకి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుద్దాం రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం అన్నవరం పంచాయతీ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం రెండవ రోజు కొనసాగింది. అన్నవరం పంచాయతీ ప్రజలు మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి ఆధ్వర్యంలో రాజన్నను స్వాగతించారు. అన్నవరం ఎస్‌టి కాలనీ నుంచి 30 మంది వైసిపి కండువాను కప్పుకొని పార్టీలో చేరారు. దాసర అగ్రహారంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రజలు చెబుతున్న సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి, పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్ పద్మావతి, ఎంపిడిఒ శ్రీధర్ బాబు, వ్యవసాయ అధికారిని శైలజ, ఎంఇఒ శ్రీధర్, పిఆర్ ఎఇ వైవాణి, ఎపిఎం శ్రీధర్ రావు, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, సొసైటీ డైరెక్టర్లు ఇసుక మదన్మోహన్ రెడ్డి, గొట్టిపాటి ప్రసాద్ నాయుడు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్‌లు, తదితరులున్నారు.

ఆక్వారైతు నడ్డి విరిచిన అధికారులు

- కరెంట్ కట్‌తో రూ.23లక్షలతో నష్టపోయిన రైతు

ప్రజాశక్తి-విడవలూరు

చనిపోయిన రొయ్యలను చూపుతున్న రైతు

అర కొరఆదాయంతో భవిష్యత్తుపై రొయ్యలు సాగు చేస్తున్న ఓ ఆక్వారైతు నడ్డిని ఊటుకూరు సబ్ స్టేషన్ ట్రాన్స్‌కో అధికారులు విరిచేశారు. ఈ సంఘటన పొన్నపూడి పెద్దపాలెం పాతురు గ్రామప్రాంతంలో సోమవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ఆక్వాసాగు చేస్తున్న రైతు అప్పంగారి రవిచంద్ర మంగళవారం పాతురు లో ఆవేదన వ్యక్తం చేశారు. తాను ట్రాన్స్‌కోకు ఎలాంటి విద్యుత్ బకాయి లేదని బిల్లులను సకాలంలో చెల్లించానని అయినా కూడా ఉన్నపళంగా తమ సర్వీసులకు వెళ్లే లైన్ జంపర్ అధికారులు తొలగించారు. దీంతో విద్యుత్ సరఫరా ఆగి సాగులో ఉన్న రొయ్యలకు ఆక్సిజెన్ అందక చనిపోయినట్లు చెప్పారు. మరో వారం రోజుల్లో పంట చేతికి అందే సమయంలో ఇలా చేయడం వల్ల తనకు రూ.23లక్షలు విలువ చేసే సరుకు డ్యామేజ్ అయిందని, దీనికి బాధ్యత ట్రాన్స్‌కో అధికారులదేనని ఆవేదన వ్యక్తం చేశారు.

వైసిపి ప్రభుత్వంలోనే అభివృద్ధి

ప్రజాశక్తి-కోవూరు

రాష్ట్రాభివృద్ధి సంక్షేమం ఒక వైసీపీ ప్రభుత్వం లోనే సాధ్యమని మాజీ మంత్రి కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు. కోవూరులో బుధవారం పలు అభి వద్ధి కార్యక్రమాలను ప్రారంభత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్ చేపడుతున్న అభివద్ధితోనే ఆకర్షితులై టీడీపీ నుంచి వైసీపీలో చేరుతున్నారన్నారు. నియోజకవర్గం లోని కొందరు టీడీపీ వీడి వైసీపీలో చేరారు. కోవూరులోని బాలికోన్నత ప్రభుత్వ పాఠశాలలో రూ.74లక్షలతో కొత్తగా నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ మిషన్‌ను, అదే విదంగా అదనపు గదిని ప్రారంభించారు. కార్యక్రమంలో దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, నలుబోలు సుబ్బారెడ్డి, శివుని నరసింహారెడ్డి, రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, పచ్చిపాల రాధాకష్ణారెడ్డి, జెడ్‌పిటిసి శ్రీలత, ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, డాక్టర్లు విజేత, వెంకటాచలపతి గౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి-బిట్రగుంట : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. ఈసంఘటన నెల్లూరు జిల్లా బోగోలు మండలం, కడనూతల జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శేఖర్ బాబు సమాచారం మేరకు.. మతులు సుబ్బరాజు(65) నిడమర్రు గ్రామం, వెస్ట్ గోదావరి జిల్లా, రామానాయుడు(65) వేమూలూరు గ్రామం, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వారు. వారి గ్రామాల నుంచి తిరుమలకు నడుచుకుంటూ బయల్దేరారు. బుధవారం మధ్యాహ్నం నెల్లూరు జిల్లా బోగోలు మండలం, కడనూతల చెరువు కట్ట వద్ద రోడ్డు పక్కన కూర్చుని సేద తీరుతున్నారు. చెన్నయ్ నుంచి ఒంగోలు వైపు వెళుతున్న లారీ అతివేగంగా పక్కనే ఆగి ఉన్న లారీని గుద్దింది. అక్కడ కూర్చున్న వారిద్దరిపై నుంచి లారీ ఎక్కడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరు కున్నారు. మతదేహాలను కావలి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని నందవరం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపిడిఒ నాగమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఊపిరితిత్తులు, గుండె, మహిళలకు ప్రత్యేక స్పెషలిస్టు మహిళా డాక్టర్లు, కంటి పరీక్షలు, బిపి, సుగర్ పలు రకాలు వైద్యపరీక్షలు నిర్వహించామన్నారు. వైద్య పరీక్షలు అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ మాధవరెడ్డి, సీనియర్ నాయకులు జి.శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎంపిపి కోనంకి శ్రీనివాసులు నాయుడు, స్థానిక సర్పంచ్ గాలిబోయిన చిన్నక్క, ఎంపిటిసి నూనె ప్రసాద్, వైసిపి నాయకులు గాలిబోయిన రామ్మోహన్, సచివాలయ కన్వీనర్ ఖాదర్‌బాషా, ఒంటెద్దు కృష్ణారెడ్డి, పెగళ్లపాడు సర్పంచ్ చెవుల శ్రీనివాసులుయాదవ్, ఇఒపిఆర్‌డి మస్తాన్ ఖాన్, వైద్య, ఐసిడిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : మండల కేంద్రమైన జలదంకిలో బుధవారం స్థానిక సచివాలయ ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ చలంచర్ల అనురాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, కావలి ఆర్‌డిఒ శీనానాయక్, మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి పాల్గొన్నారు. వైద్య సేవలు అందుతున్న విధానాన్ని పరిశీలించారు. పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జలదంకి మండలం సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, డాక్టర్లు శ్రీనివాసులు, లక్ష్మీ, అమీన్, ప్రవల్లిక, పద్మావతి, తహశీల్దార్ సిహెచ్ పద్మావతి, ఎంపిడిఒ శ్రీధర్ బాబు, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, డైరెక్టర్ ఇసుక మదన్మోహన్ రెడ్డి, నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఒ కరుణకుమారి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వాసిలి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, సర్పంచ్ సిహెచ్ రమా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ కరుణకుమారి జగనన్న సురక్ష క్యాంపును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిటిసి కోఆప్షన్ సభ్యులు ఎస్‌డి ఖాజా మస్తాన్, ఉప సర్పంచ్ పద్మాయ్య నాయుడు, వైసిపి నాయకులు బొడ్డు గిరినాయుడు, డాక్టర్ దేవానంద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని ఇందుపూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్, బుధవారం ప్రాథమిక పాఠశాల ఆవరణంలో క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో వైద్య బృందం 419 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, ఎంపిడిఒ ఎస్.శ్రీదేవి, ఇఒపిఆర్‌డి కె.పెంచల వీరేంద్ర, పంచాయతీ కార్యదర్శి వేణు, సర్పంచి ఎస్.కె.రెహనా బేగం, ఎంపిటిసి నిమ్మల సుజాత, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని పెద్ద పట్టపుపాలెం గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఎంపిడిఒ ఎవి కృష్ణమోహన్ పాల్గొన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన పలు స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎపిఎం కాంతారావు, పెద్ద పట్టపుపాలెం సర్పంచ్ రామంజి సరోజనమ్మ, ఎంపిటిసి గంగనగారి యాదగిరి, మాజీ సర్పంచ్ నగన్నగారి శ్రీనివాసులు, పిహెచ్‌సి డాక్టర్ హరికృష్ణ, ఎఎన్ఎం కె వెంకటమ్మ, సచివాలయ కార్యదర్శి సులోచన, వలంటీర్లు, గృహ సారథులు, నాయకులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-దగదర్తి : ప్రజలకు కార్పొరేషన్ హాస్పిటల్‌లో మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మొట్టమొదటిసారిగా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిన ఏకైక నాయకుడని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. అనంతరం జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆరోగ్యశ్రీ పథకంలో అనేక కొత్త రోగాలను చేర్చినట్లు తెలిపారు. బుధవారం మండలంలోని చెన్నూరు పంచాయతీలో జగనన్న ఆరోగ్యశ్రీ సురక్ష పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతమంది నిరుపేదలు వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకొని వచ్చి ఎంతమంది ప్రాణాలు నిలిపిన దాత రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ రెండు రోజుల కిందట వడ్డెరకు చెందిన పదేళ్ల బాలికకు కిడ్నీ లివర్ చెడిపోయాయని ఆపరేషన్ చేయాలంటే రూ.20 లక్షలు ఖర్చు అవుతుందని తల్లిదండ్రులకు డాక్టర్ చెప్పడంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో వారు తన దగ్గరకు వచ్చినట్లు తెలిపారు. ఈ విషయమై ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి తీసుకొని వెళ్లడంతో చెన్నైలో ఉన్న విజయ హాస్పిటల్ బాలిక చికిత్స తీసుకుంటున్న విషయాన్ని వైద్యులను అడిగి తెలుసుకున్న వెంటనే పెద్ద మనసు చేసుకొని సీఎం మాట్లాడి ఆ బాలికకు ప్రభుత్వం నుంచి రూ.20 లక్షలు సహాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ విజయ్ కుమార్, డాక్టర్లు, నర్సులు, వలంటీర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ బాలికా దినోత్సవం

ప్రజాశక్తి-కావలి వెంగళరావు నగర్లోని శ్రీ పొట్టిశ్రీరాములు ఉన్నత పాఠశాలలో సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో "అంతర్జాతీయ బాలికల దినోత్సవం" సందర్భంగా బుధవారం టెలివిజన్, ద్వారా బాల్యవివాహాలు, కిషోర బాలికల, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణం వెంగళరావు నగర్లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ రమ్యశ్రీ, హెల్త్ సూపర్‌వైజర్ సుగుణలు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు హయ్యుల్ హయ్యమ్, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్‌భాషా, విశ్రాంత లెక్చరర్, ఎమ్.వి.ఎన్. ప్రసాదరావు, ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ముసునూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్, సి.శారద. కావలి "జమాఅత్ ఇస్లామి హింద్" మహిళా విభాగం ఆధ్వర్యంలో 'అంతర్జాతీయ బాలికా దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాతిమా, నూర్జహాన్, బుస్రా, సకినాపాల్గొని ప్రసంగించారు.

ప్రజాశక్తి-సంగం : మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం ప్రిన్సిపల్ సుమతి జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తహశీల్దార్ నాగరాజు పాల్గొని బాలికల చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పొదుపు ఎపిఎం విజయలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

తేదీ: 11-10-2023

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, లింగసముద్రం మండలం, మేదరమెట్లపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని రామాలయం వద్ద సర్వే నెంబర్ **102** లోని **142.85** ఎకరముల విస్తీర్ణములో ఎండిపోయిన చిల్లచెట్లు కొట్టుకొని అమ్ముకునే హక్కును పొందేందుకు **తేది 16-10-2023న ఉదయం 10.00 గంటల** నుండి గ్రామ పంచాయితీ ఆవరణలో సీల్డు టెండర్-కం-ఆక్షన్ పద్ధతి ద్వారా వేలం నిర్వహించబడును. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొన వచ్చును. వేలంపాట షరతులు:-1.వేలంపాట పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వులకు లోబడి జరుపబడుతున్నది. 2.పంచాయితీకి బకాయిదారులు వేలంపాట నందు పాల్గొనుటకు అనర్హులు. 3. సీలు టెండర్ లో పాల్గొనేవారు సీల్డు టెండర్ షెడ్యూలు ఫారము ధరవత్తు రూ **5000/- తేది 16-10-2023న ఉదయం 10.00 గంటల నుండి 1.00 గంటల** వరకు నగదు రూపేణ చెల్లించి రసీదు పొందవలెను. 4. బహిరంగ వేలంపాట నందు పాల్గొన దలిచిన వ్యక్తులు రూ **5000/-** ధరావత్తు ను **తేది 16-10-2023న మధ్యాహ్నం 2.00 గంటల** లోపు చెల్లించి రసీదు పొంది ఉండవలెను. 5.హెచ్చు పాట దారుని ధరావత్తు తప్ప మిగిలిన వారి ధరావత్తులు పాట పూర్తయిన వెంటనే వాపసు ఇవ్వబడును. 6.వేలంపాటను ఏ కారణము తెలపకనే ఆపి వేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు. 7 మిగిలిన షరతులు పాట కాలమందు తెలుపబడును.

ఇట్లు /- **పంచాయతీ కార్యదర్శి,**
మేదరమెట్లపాలెం గ్రామం, లింగసముద్రం (మం), ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.

నోటీసు
ఒంగోలు ఫ్యామిలీ జడ్జి మరియు ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA No :1573/2022
IN
OS No : 64/2022

తూమాటి బాలకృష్ణ .... పిటిషనరు(వాది)
వర్సెస్
తూమాటి బ్రహ్మయ్య వగైరాలు
.... రెస్పాండెంట్స్ (ప్రతివాదులు)

To
D13) ఓరుగంటి తేజస్వి తండ్రి వెంకటరమణయ్య
D14) ఓరుగంటి సింధూర తండ్రి వెంకటరమణయ్య
పై ఇద్దరూ డోర్ నెంబర్ 10-2-41/3కోటారెడ్డి నగర్, కందుకూరు (పోస్ట్)(మండలం)
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

పిటిషనరు మీ వగైరాలపై భాగపంపిణి దావా చేసి దావా తీర్మానం అయ్యేవరకు దావా లోనిఆస్తులను పరాదినములు చేయకుండా ఇంజక్షన్ ఉత్తర్వులు కోరుచు పిటిషన్ దాఖలుచేయగా మీ నోటీసు నిమిత్తం తేదీ: 17.10.2023 కి వాయిదా వేసినారు కనుక వాయిదా రోజున ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది లెని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //
వాయిదా తేది 17.10.2023 ఇట్లు
చుండూరి వెంకట్రావు
పిటిషనర్ తరఫున అడ్వకేట్
మంగమూరు డొంక, ఒంగోలు